

ఆవాజ్ రూరల్ కార్యదర్శిగా సయ్యద్ అన్సార్

సయ్యద్ అన్సార్

ప్రజాశక్తి -నెల్లూరు : ఆవాజ్ రూరల్ కమిటీ సమావేశం ఆదివారం డైకాస్ రోడ్ సెంటర్ వద్ద జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సయ్యద్ రఫీ అహ్మద్ కార్యదర్శి షేక్ రషీద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మస్జిద్ మైనారిటీల సమస్యలపై పనిచేయాలని తీర్మానం చేశారు. అక్క చెరువు పాడు వద్ద నిర్మిస్తున్న మైనారిటీ గురుకుల పాఠశాలను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా సయ్యద్ అన్సార్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిపిఎం రూరల్ కార్యదర్శి ఐత్తల కష్టయ్య ఉన్నారు.

టిడిపి శ్రేణుల్లో ఉత్కంఠ

తెరపైకి పోతుల రామారావు - అభ్యర్థిని ప్రకటించాలని కోరుతున్న కార్యకర్తలు

ఇంటూరి నాగేశ్వరరావు, టిడిపి కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి

పోతుల రామారావు, మాజీ ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గ అసెంబ్లీ టిక్కెట్ ఎవరికనే విషయం పై సైకిల్ శ్రేణుల్లో ఉత్కరత నెలకొంది. నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావుకే టిక్కెట్టు లభిస్తుందని కొంతకాలంగా భావిస్తున్నప్పటికీ ఇప్పుడు కొత్త పేరు తెరమీదకు వస్తోంది. మాజీ శాసన సభ్యుడు పోతుల రామారావు పేరు నాలుగైదు రోజులుగా తెరపైకి వచ్చింది. పోతుల రామారావు కందుకూరు నియోజకవర్గానికి పాతకాపే. 2014 శాసనసభ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా కందుకూరు నుంచి పోటీ చేసి గెలిచిన ఆయన 2016లో పార్టీ ఫిరాయించారు. టిడిపిలో దూకారు. ఆ తర్వాత 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన ఓడిపోయారు. కందుకూరు నియోజకవర్గ చరిత్రలో ఏనాడు లేనంతగా సుమారు 15 వేల ఓట్ల తేడాతో వైసిపి అభ్యర్థి, శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి చేతులు ఓడిపోయారు. ఆ తర్వాత కొంతకాలం పోతుల రామారావు క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్నారు. అనారోగ్యం కూడా ఆయనను కొంత కాలం రాజకీయాలకు దూరం చేసింది. రెండేళ్లుగా ఆరోగ్యం కుదుటపడినప్పటికీ కందుకూరు నియోజకవర్గం టిడిపి రాజకీయాల్లో పోతుల క్రియాశీలకంగా కనిపించడంలేదు. అప్పుడప్పుడు తనకు సన్నిహితులైన టిడిపి నాయకుల ఇళ్లలో శుభ ,అశుభ కార్యక్రమాలకు హాజరవుతున్నారు. అప్పుడప్పుడు పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును కలిసి వస్తున్నారు. నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలతో పెద్దగా సంబంధాలు ఏర్పడనప్పటికీ సంక్రాంతి పండుగ కు ముందుగా పోతుల రామారావు పేరట నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో ప్రజలకి శు భాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలు వేలిశాయి.

ప్రకాశం జిల్లా టంగుటూరులోని ఆయన స్వగ్రామమైన టంగుటూ నుంచి కొందరు వ్యక్తులు ఫ్లెక్సీ బోర్డులు తెచ్చి మండల కేంద్రాల్లో వేసి వెళ్లారు. అప్పటి నుంచే పోతల రామారావు మళ్లీ క్రియాశీలం అవుతున్నారని ప్రచారం పొంగింది. నియోజకవర్గంలోని ఆయన అనుచరులు కొందరు టంగుటూరుకి వెళ్లి కలవడం ప్రారంభించారు. అయితే పార్టీ కార్యకర్తల్లో మాత్రం పోతులపై వ్యతిరేకత ఉంది. పోతుల శాసనసభ్యుడిగా ఉన్న కాలంలో ఆయన దర్శన భాగ్యం పార్టీ కార్యకర్తల్లో అత్యధికులకు లభించకపోవడమే విందుకు కారణం. పోతుల తన హయాంలో మండలానికి ఒక ఇన్‌ఛార్జిని నియమించారు. ఇతర నియోజ కవర్గాలకు చెందిన బంధువులు, స్నేహితులను మండల ఇన్‌ఛార్జులను నియ మించారు. దీంతో శాసనసభ్యుడుని స్వయంగా కలవలేకపోయామనే అసంతృప్తి పార్టీ కార్యకర్తల్లో చెల్లరేగింది. దీని ఫలితంగానే కందుకూరు నియోజకవర్గంలో ఎన్నడూ లేనంత ఎక్కువ తేడాతో 2019లో పోతుల ఓడిపోయారు. ఈ పరిస్థితుల్లో ఇప్పుడు మళ్లీ తెరమీదకు వస్తున్నారని ప్రచారం సాగడంతో పార్టీ కార్యకర్తల్లో వైపు అయోమయం. మరోవైపు ఉత్కంఠ నెలకొన్నది. ఇంకోవైపు కనిగిరి నియోజకవర్గానికి చెందిన కోటపాటి జనార్ధన్‌రావు కూడా కందుకూరు నియోజకవర్గ టిడిపి టిక్కెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే టిడిపి అధిష్టానం త్వరగా అభ్యర్థిని ప్రకటించి ఉత్కంఠతకు తెరదించాలని ఆ పార్టీ కార్యకర్తలు కోరుతున్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ అనిల్‌కుమార్ యాదవ్

ఆలయ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-నెల్లూరు :

తల్పగిరి రంగనాథస్వామి ఆలయం అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని ఎంఎల్ఎ పి అనిల్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలో ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం జరిగింది.మాజీ మంత్రి, నగర శాసనసభ్యులు అనిల్‌కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఆయన మాట్లాడుతూ తల్పగిరి రంగనాథస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఆ భగవంతుని ఆశీస్సులతో ప్రమాణస్వీ కారోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం నూతన ఆలయ కమిటీ చైర్మన్‌గా మంచికంటి శ్రీనివాసులు, కమిటీ సభ్యులు పిన్నపరెడ్డి రాజేంద్ర, వేలూరు శ్రీనివాసులు, సాదా గోపి, బల్లవోలు రమణయ్య, ఎర్రబోలు మాధవి, అడపా లక్ష్మి, బాగి ప్రియాంక, వీరేపల్లి పద్మజల చేత ప్రమాణస్వీకారోత్సవం నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీగా బాధ్యతలు స్వీకరించిన సభ్యులు మాట్లాడుతూ ప్రాచీన కాలం నాటి దేవస్థానానికి సేవ చేసుకోవడం ఎంతో భాగ్యమని, కమిటీ సభ్యులందరూ సమన్వయం చేసుకుంటూ దేవస్థాన అభివద్ధికి కషి చేస్తామన్నారు. వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి సన్నపురెడ్డి పెంచలరెడ్డి, కార్పొరేటర్లు షేక్ అస్మ, గుంజి జయలక్ష్మి, ఎపి ఆగ్రో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొణిదల సుధీర్ ఉన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

ఐక్య ఉద్యమాలతో సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-నెల్లూరు :ఉద్యోగులందరూ ఐక్యంగా కలిసి ఉద్యమిస్తే తప్ప సమస్యలు పరిష్కారం కావని ఎపిజెఎసి అమరావతి రాష్ట్ర సెక్రటరీ జనరల్, ఎపి పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదర్ రావు పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్ లోని ఎపి ఆర్ ఎస్ ఏ భవన్ నందు ఎపిజెఎసి అమరావతి జిల్లా మహిళా కమిటీ ఆవిర్భావ సభ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పలిశెట్టి దామోదర్ రావు తో పాటు ఎపి జెఎసి అమరావతిరాష్ట్ర మహిళా విభాగం చైర్మన్ పారే లక్ష్మి, ప్రధాన కార్యదర్శి పొన్నూరు విజయలక్ష్మి, ట్రెజరర్ గంటా పావని హాజరయ్యారు. పలిశెట్టి దామోదర్ రావు మాట్లాడుతూ ఉద్యోగులు పోరాటాలు వలన ప్రభుత్వాలు స్పందించి సమస్యలు పరిష్కార మార్గం చూపుతాయే తప్ప ఉద్యోగులు ఎవరికి వారు ఉంటే సమస్యలను ప్రభుత్వం పట్టించు కోదన్నారు. తమ ఉద్యమ ఫలితంగానే ప్రభుత్వం ఉద్యోగులకు అనేక జీవోలు ఇచ్చి వేలకోట్ల రూపాయల బకాయిల నగదును చెల్లించిం దన్నారు. భవిష్యత్తులో మహిళా ఉద్యోగుల సమ స్యల పట్ల మహిళలే ఉద్యమించి పరిష్కరిం చుకునే విధంగా జిల్లా కమిటీలు రాష్ట్ర కమిటీ బలోపేతం అవ్వాలని పిలుపునిచ్చారు. మహిళా విభాగం రాష్ట్ర చైర్మన్ పారే లక్ష్మి మాట్లాడుతూ మహిళా ఉద్యోగులకు రావాల్సిన హక్కులను సాధించు కొనుటకు మహిళలందరూ కలిసికట్టుగా ఉండి సాధించుకోవాలని అందుకు తోడ్పాటుగా ఎపి జెఎసి అమరావతి ఎల్లప్పుడూ అండగా ఉం టుందని తెలిపారు. ప్రధాన కార్యదర్శి పొన్నూరు విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పురుషులతో సమానంగా మహిళా ఉద్యోగులు పనిచేస్తున్నామని పనిచేసే చోట మౌలిక వసతులు, భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

నూతన కమిటీ ఏర్పాటు

ఎపి జెఎసి అమరావతి నెల్లూరు జిల్లా మహిళా విభాగం నూతన కమిటీని రాష్ట్ర నాయకులు ఎంపిక చేశారు. వీరిలో జిల్లా అధ్యక్షురాలుగా కె బాలకోటమ్మ (రెవెన్యూ) అసోసియేట్ చైర్మన్‌గా వై విజితా రెడ్డి (సర్వ శిక్ష అభియాన్), ప్రధాన కార్యదర్శిగా డి సుభాషిని (ఆర్టీసీ) ట్రెజరర్ గా ఎం దివ్య తేజ (కోపరేటివ్ డిపార్ట్మెంట్)" మరో ఎనిమిది మందిని జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎంపిక చేసి ఎంపికైన సభ్యుల ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్ర మంలో ఏపీ జెఎసి అమరావతి అసోసియేట్ చైర్మన్ ఈవిఎం శరత్ బాబు, ప్రధాన కార్యదర్శి ఓ వి ప్రసాద్, కో చైర్మన్లు మురళి కష్ణ, చిరంజీవి ,చిన్నయ్య, కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఏపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు, ఎపి పిటిడి ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు నారాయణ రావు ఏపీజేఏసీ అమరావతి సభ్య సంఘాల నాయ కులు కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

వైసిపిని సాగనంపాలి :టిడిపి

ప్రజాశక్తి-కందుకూరు :వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపితేనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందని కందుకూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక విద్యుత్ ఛార్జీలు, నిత్యవసర వస్తువులు పెరుగుదలతో సామాన్య ప్రజానీకం బతికే పరిస్థితి లేదన్నారు. టిడిపి ఐదేళ్లపాటు పరిపాలించినా పైసా కూడా కరెంటు ఛార్జీలు పెంచలేదన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక 200 యూనిట్లు కరెంటు ఉచితం అన్నారేకానీ ఏ ఒక్కరికి ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రంలో వైసీపీ నేతల ఇసుక, మట్టి దోపిడీలు ఎక్కువయ్యాయని, రాష్ట్రంలో పేదలను బెదిరించి వారి భూములు కబ్జా చేయడంలో వైసీపీ నేతలు ముందుంటున్నారని నాగేశ్వరరావు విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చాక మినీ మేనిఫెస్టో చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం ఖాయమని ముఖ్యంగా మహిళలు, యువత, రైతులు అన్ని విధాలుగా మేలు జరిగేలా పథకాల అమలు చేస్తామని ఇంటూరి నాగేశ్వరరావు హామీ ఇచ్చారు.

కేబుల్ వైర్లు చోరీ

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరు :గుండ్లపాలెం పొలాల్లో ఏర్పాటుచేసిన వ్యవసాయ మోటారు పంపుసెట్లు బిగించిన 9 మంది రైతులకు చెందిన సుమారు 40000 రూపాయలు విలువైన కేబుల్ వైరు చోరీకి గురైనట్లు గుడ్లూరు పోలీస్ స్టేషన్లో రైతులు ఆదివారం ఫిర్యాదు చేశారు. గుడ్లూరు కు చెందిన సాదినేని వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మహేష్ ,గుండ్లపాలెం చెందిన మరో ఐదుగురు రైతులకు చెందిన వ్యవసాయ మోటారు పంపు చెట్లకు బిగించిన కేబుల్ వైరు రాత్రికి రాత్రి చోరీకి గురైనట్లు బాధిత రైతులు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేబుల్ వైరు చోరీ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

లెనిన్‌కు నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : స్థానిక కోటారెడ్డిభవన్ లో లెనిన్ శత వర్ధంతి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బి మాలకొండయ్య మాట్లా డుతూ మార్క్సిజాన్ని రష్యాకు అన్వయించి, 1917 అక్టోబర్ మహావిప్లవాన్ని విజయపథాన నడిపిన సారధి అని కొనియాడారు.

బి వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై ఆనంద్ మోహన్, బౌద్ధ దమ్మ నాయకులు గాండ్ల హరిప్రసాద్, చనమాల కోటేశ్వరరావు, సిపిఐ నాయకులు ఎస్.కె హుస్సేన్, ఆదినారాయణ, బాల బ్రహ్మాచారి, కోటేశ్వరరావు, లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, ఉప్పుటూరు మాధవరావు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి నెల్లూరు సిటీ : నెల్లూరు నగరంలో నారాయణ చేసిన అభివద్ధి పనులు, ప్రజలకు చేసిన సేవ అడుగడుగునా కనిపిస్తున్నాయని, రోజురోజుకు ప్రజాధరణ పెరిగి గెలుపుకు బాటలు వేస్తున్నారని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ లు పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని 11వ డివిజన్లో తెలుగుదేశం పార్టీ కార్యాల యం ఆదివారం వారు ప్రారంభించారు. డివిజన్ అధ్యక్షులు గొడ్డేటి నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి సిహెచ్ నారాయణ,నాగార్జున, సునీల్ లక్ష్మయ్య,చందు,రాంకీ, అరిగెల రాంబాబు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా సభ్యులకు సూచనలు

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : నెల్లూరు రూరల్ నియోజకవర్గ టిడిపి సోషల్ మీడియా సభ్యులతో టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును నెల్లూరు రూరల్ శాసనసభ్యులుగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసర ముందన్నారు. క్లస్టర్ ఇంచార్జి జలదంకి సుధాకర్, నెల్లూరు పార్లమెంటరీ అధ్యక్షులు రసూల్, టీడీపీ నాయకులు దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, షంషుద్దీన్, మదన్ కుమార్ రెడ్డి, పి రాము ఉన్నారు.

'లింబో' చిత్రం ఆడియో రిలీజ్

నెల్లూరు అర్బన్ : సినిమా కొన్ని శతాబ్దాలుగా ప్రేక్షకులకు వినోదాన్ని, విజ్ఞానాన్ని అంది స్తోందని సినీ దర్శకులు మహేష్ చంద్ర పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు లోని టౌనుహాలులో క్లాసికల్, వెస్ట్రన్ డాన్స్ మరియు సింగింగ్ ఫెస్టివల్ ఘనంగా జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. మదీనా వాచ్ అధినేత ఇంతియాజ్ కు 'సేవారత్న' అవార్డు, స్వర్ణ అలర్జీ చెస్ట్ కేర్ సెంటర్ డాక్టర్ కె.పెంచలరెడ్డికి 'వైద్యరత్న' అవార్డుతో ఘనంగా సత్కరించారు. 25 కళా సంఘాల గౌరవాధ్యక్షులు అమరావతి కష్ణా రెడ్డి మాట్లాడారు. అనంతరం ఎస్.వి.ఎస్.క్రియేషన్స్ లింబో చిత్రం ఆడియోను దర్శకుడు చంద్రమహేష్, సినీ హీరో ఓంకార్ వర్మ, అమరావతి కష్ణా రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి, షేక్ షబ్బీర్, తలారి వెంకటయ్య, చీదరాల చెన్నయ్య, షేక్ రియాజ్ బాషా, అందే శ్రీనివాసులు, ఆర్.అలేఖ్య, రవి గోగులపల్లి, రాచపాలెం రఘు, సినీ నటులు రూప రెడ్డి, దర్శకులు సుధాకర్ రెడ్డి, మురళీమోహన్ రాజు, నిర్మాత కె.శైలజ ఉన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

ప్రభుత్వ నిర్బంధ చర్యలపై సిఐటియు నాయకుల ఆగ్రహం

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్‌కుమార్

ప్రజాశక్తి-నెల్లూరు : అంగన్‌వాడీలపై ప్రభుత్వం నిర్బంధం విధించడం వెంటను మానుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్ కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌కు ఎదురుగా నిరవధిక సమ్మె నేపథ్యంలో అంగన్‌వాడీలు చేస్తున్న నిరసన దీక్షలు ఆదివారం నాటికి 41వ రోజుకు చేరాయి. ఈ దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి అజయ్ కుమార్ మాట్లాడారు. 41 రోజులపాటు సుదీర్ఘంగా తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు పోరాడుతుంటే ప్రభుత్వం వారి పట్ల నిరంకుశంగా, వ్యవహరిం చడం దారుణ మన్నారు. విజయవాడలో శాంతి యుతంగా నిరవధిక దీక్షలు చేస్తున్న నాయకులను పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నగరంలో శనివారం కార్మిక, ప్రజా సంఘాలు చేపట్టిన రాస్తారోకో కార్యక్రమంలో పోలీసు ట్రేడ్ యూనియన్ నాయకులపట్ల, అంగన్‌వాడీ కార్యకర్తల పట్ల వ్యవహరించిన తీరు దుర్మార్గమన్నారు. శాంతి యుతంగా చేస్తున్న రాస్తారోకోశ్రీఱ భగ్నం చేసేందుకు పోలీసులు విశ్వప్రయత్నాలు చేశారని, అంగన్‌వాడీ మహిళల పట్ల మగ పోలీసులు దురుసుగా వ్యవహరించడం హేయవ ఎన్నారు. పాదయాత్రలు, ఎన్నికల ప్రచార సమయంలో అంగన్‌వాడీలకు చేసిన హామీలను పరిష్కరించకుండా ఇటువంటి నిర్బంధాన్ని ప్రయోగించడం ద్వారా ఇది మరింత జటిలంగా మారుతుందన్నారు. అంగన్‌వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనం అందజే యాలన్నారు. గ్రాడ్యూటీ అందజేయాలని, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ వంటి సమస్య పరిష్కారం కాదని ఈ ప్రభుత్వం గ్రహించాలన్నారు. శాంతియుతంగా జరుగు తున్నదీక్షలను ర్యాలీలను భగ్నం చేసేందుకు పోలీసులను ఉపయోగించడం, దాడులకు పాల్పడడం వెంటనే ఆపాలని, బెదిరింపులు, నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరని ఈ ప్రభుత్వం ఇప్పటికైనా గ్రహించాలన్నారు. అంగన్వాడీలతో వెంటనే చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలన్నింటినీ పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టీవీవి.ప్రసాద్ నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు రూరల్ అధ్యక్షులు కొండా ప్రసాద్ అంగన్వాడీ యూనియన్ నాయకులు బి రజిని, మల్లెమ్మ, రమాదేవి, ఉష పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

కళాశాలను ప్రారంభిస్తున్న మంత్రి కాకాణి, ఎంపి వేమిరెడ్డి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి పక్కా బ్లాక్ మెయిలర్ అంటూ వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వి మర్శించారు. ఆదివారం మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలసి తోటపల్లిగూడూ రు మండలంలో పలు అభివృద్ధి పను ప్రారం భించారు. మంత్రి కాకాణి సోమి రెడ్డిపై విమర్శలు సంధించారు. రానున్న ఎన్నిక ల్లో ఖర్చుల కోసం చంద్రమోహన్ రెడ్డి బ్లాక్ మె యిల్ రాజకీయాలకు పాల్పడుతున్నారని మం త్రి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. అందుకోసం చం ద్రమోహన్ రెడ్డి క్రిష్ణపట్నం పోర్టును ఎంచుకొన్నా రని గోవర్ధన్ రెడ్డి ఏద్దేవా చేశారు. కష్ణపట్నం మూతపడే పరిస్థితే లేదని మంత్రి గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. తొలుత తోటపల్లి గూడూరులో నాయుడు దశరథరామిరెడ్డి జూ ని యర్ కళాశాలకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో కలసి మంత్రి కాకాణి ప్రారంభోత్సవం చేశా రు. కళాశాల అభివద్ధికి నాయుడు నాగేశ్వర మ్మ ట్రస్టు ద్వారా రూ. 60 లక్షలు అందించామ ని ఆదికేశవుల తెలిపారు. దానికి ప్రభుత్వం ద్వారా రావలసిన మ్యాచింగ్ గ్రాంట్ రూ 2 కోట్ల 10 లక్షలు అందించాలని మంత్రికి విజ్ఞప్తి చేశా రు. దీంతో స్పందించిన మంత్రి కాకాణి రాజ్య సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారం తో కళాశాలకు రావలసిన మ్యాచింగ్ గ్రాంట్ మంజూరుకు హామీ ఇచ్చారు. ఆదికేశవుల రెడ్డి మంత్రి గోవర్ధన్ రెడ్డికి, ఎంపీ ప్రభాకర్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. మాచర్లవారి పాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను మంత్రి ప్రారం భిం చారు. ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శంకు స్థాపన చేశారు. వైసిపి కన్వీ నర్ ఉప్పల శంకరయ్య గౌడ్, చిల్లకూరు సుధీర్ రెడ్డి, ఎంపీపీ స్వర్ణలత, జెడ్పిటిసి శేషమ్మ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, కళాశాల ప్రిన్సిపాల్ ధనుంజయ్ కుమార్, నాయుడు ఆది కేశవుల రెడ్డి కళాశాల విద్యార్థులు స్థానిక నేతలు పాల్గొన్నారు.

టిడిపిని ఆదరించండి : సోమిరెడ్డి



మాజీ మంత్రి చంద్ర మోహన్ రెడ్డిని సన్మానిస్తున్న దశ్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :

రానున్న ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీని గెలిపించాలని మాజీ మంత్రి సోమిరెడ్డి చం ద్రమోహన్ రెడ్డి కోరారు. ఆదివారం తోటపల్లి గూడూరు మండలం పేడూరులో గౌడ్ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. స్థానిక టీడీపీ నాయకులు విమల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో సోమిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అనుచరుల దౌర్జన్యాల కారణంగా పోర్టు మూతపడ బోతోందన్నారు. కంటైనర్ టెర్మినల్ తమిళనాడుకు తరలిపోతే కష్ణపట్నంలో మిగిలేది బొగ్గు, బూడిదే అని చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. సర్వేపల్లి నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి, మంత్రిని చేసినందుకు కాకాణి గోవర్ధన్ రెడ్డి 10 వేల మంది కార్మికుల పొట్టలు గోడుతున్నారని మాజీ మంత్రి సోమిరెడ్డి ఆరోపించారు. ఎందరో రైతుల త్యాగంతో ఏర్పాటైన కంటైనర్ టెర్మినల్ మంత్రి కాకాణి దుర్మార్గాల కారణంగా సర్వేపల్లికి దూరమవు తుండటం బాధాకరమని సోమిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కష్ణపట్నంలో కంటైనర్ టెర్మినల్ మూసేసే విషయం తాను బయటపెట్టే వరకూ వైసీపీ ప్రభుత్వం రహస్యంగా ఉం చడంలో ఆంతర్యమేంటను అయన ప్రశ్నించారు. నేలటూరులోని ఏపీ జెన్ కో ప్రాజెక్టు ప్రైవేటు పరం కాకుండా కాపాడుకున్న తరహాలోనే కంటైనర్ టెర్మినల్ తరలిపోకుండా అందరితో కలిసి ఉద్యమం చేపడతామని చంద్రమోహన్ రెడ్డి హెచ్చరించారు. గౌడ్ కులస్తులు వ్యక్తిగత విభేదాలు విడనాడి ఐక్యమత్యంగా రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు గౌడ్ కులస్తులు గట్టిగా కషి చేయాలని మాజీ మంత్రి చంద్రమోహన్ రెడ్డి కోరారు. సోమిరెడ్డిని గౌడ్ సామాజికవర్గం వారు ఘనంగా సన్మానించారు. టీడీపీ అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి, టిడిపి నాయ కులు సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మన్నెం మధు సూదన్, జితేంద్ర, కిరణ్, జానా శ్రీని వాసులు, కోసూరు నారాయణ, ఎల్లసిరి శ్రీహరి, నాసిన గిరి, ఎం. చంద్రశేఖర్, పోట్లపూడి శీనమ్మ పాల్గొన్నారు.

ఎన్‌సిసి క్యాడెట్లకు వీడ్కోలు

ప్రజాశక్తి-కందుకూరు : కష్టేఫలి నానుడికి తానే తార్కాణమని, సాధారణ కుటుంబంలో పుట్టి ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఆఫీసర్ స్థాయికి ఎదిగానని రిటైర్డ్ లెఫ్ట్ నెంట్ రమణయ్య ఉద్బోధించారు. క్రమశిక్షణ ఉన్నత స్థాయికి మార్గదర్శకమని ఆయన పేర్కొన్నారు. ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో ఆదివారం సీనియర్ ఎన్.సి.సి కాడేట్స్ కు జూనియర్స్ ఏర్పాటుచేసిన వీడ్కోలు సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సందేశమిచ్చారు. అనతి కాలంలోనే ప్రకాశంలో ఎన్.సి.సి ఎదుగుదలకు ప్రధాన కారణం విద్యార్థుల క్రమశిక్షణగా ఆయన అభివర్ణించారు.ఎన్.సి.సి కి ఎంపికైన విద్యార్థుల అవిరళ కషి, చిత్తశుద్ధి ఉన్నతాధికారుల దష్టిలో ఉన్నందున అనుహ్యంగా కాలేజీకి కూడా ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చిందని రమణయ్య ప్రశంసించారు.

కంచర్ల రామయ్యను సత్కరిస్తున్న దృశ్యం

కరస్పాండెంట్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ అకడ మిక్స్, ఉద్యోగ, ఉపాధితో పాటు ఎన్.సి.సి నీ కూడా తమ కాలేజీ అగ్రభాగాన ఉండేందుకు కషి చేస్తున్నామన్నారు. తమ లక్ష్యానికి ఎన్.సి.సి క్యాడేట్స్ ఇస్తున్న తోడ్పాటు కూడా ఎనలేనిదన్నారు. ట్రెక్కింగ్, ఫైరింగ్, తదితర కార్యక్రమాలలో తమ విద్యార్థుల బాగ స్వామ్యానికి ఎన్.సి.సి ఆఫీసర్లు హిమామ్, సంతోష్ లు సహకారం మరువలేనిదని రామయ్య పేర్కొన్నారు.ఇప్పటికే కొందరు సీనియర్ అండర్ ఆఫీసర్లుగా ఎంపికయ్యారని వారిని ఆదర్శంగా తీసుకుని ప్రస్తుత విద్యార్థులను కూడా కార్పొరేట్ జాబ్స్ కు దీటుగా అండర్ ఆఫీసర్ లాంటి ఉద్యోగాలకు ప్రోత్స హిస్తామని కాలేజీ ఎన్.సి.సి నిర్వాహకుడు. ఎస్.ఎన్ మీరావలి భరోసా ఇచ్చారు సుదూర ప్రాంతాల్లో జరిగే ఈవెంట్స్ కి కూడా తమలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తూ ఎదుగుదలకు సహకరిస్తున్న కరస్పాండెంట్ రామయ్యను విద్యార్థులు,ఆఫీసర్లు శాలు వాతో సత్కరించారు.

బిఎస్‌పి సర్వేపల్లి అభ్యర్థిగా జానకిప్రసాద్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పి) సర్వేపల్లి ని యోజకవర్గం అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జానకి ప్రసాద్ పేరు ఖరారైంది. ఈ మేరకు బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు బి పరంజ్యోతి ప్రకటించారు. ఆదివారం బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. జానకి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథి గా పరంజ్యోతి పాల్గొన్నారు. భక్కా పరంజ్యోతి నెల్లూరు జిల్లాలో వివిధ నియోజకవర్గాలకు అ భ్యర్థులను ప్రకటించారు. ఈ మేరకు ఆయన సర్వేపల్లి నియోజకవర్గం బిఎస్పి అభ్య ర్థిగా జానకి ప్రసాద్ (ఎస్సీ), ఉదయగిరి నియోజ కవర్గ అభ్యర్థిగా క్రాకుటూరు పుష్పాంజలి (ఎస్సీ), ఆత్మకూరు నియోజకవర్గం అభ్యర్థిగా నందా ఓబులేష్ (ఎస్సీ), నెల్లూరు రూరల్ అభ్యర్థిగా బి. శ్రీరామ్ (ఎస్సీ), కావలి నియోజకవర్గం అభ్యర్థి గా గుంజు వెంకటేశ్వర్లు (బీసీ), కందుకూరు నియో జకవర్గం అభ్యర్థిగా పేరం సత్యం (ఎస్టీ) పరం జ్యోతి ప్రకటించారు. కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ : రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 17వ డివిజన్, వెలగచెట్టు సంగంకు చెందిన వల్లం విజయ్ మరియు వారి మిత్రబందం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వారికీ పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రూరల్ ఎంఎల్ఎ కోటారెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రెండు నెలల్లో టిడిపి, జనసేన పార్టీ కూటమి అధికారంలోకి వస్తుంది. చంద్ర బాబు నాయుడు గారు ముఖ్య మంత్రి అవ్వడం ఖాయమన్నారు. ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అని ప్రజలు కసిగా ఎదురు చూస్తున్నారు. చంద్రబాబు నాయుడు గారిని ముఖ్య మంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే కార్యకర్తల, నాయకుల గౌరవం కాపాడేవిధంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. క్లస్టర్ ఇంఛార్జి సాబీర్ ఖాన్, టీడీపీ నాయకులు ఊటుకూరు దత్తాత్రేయ, పంట్రంగి అజయ్, దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఎస్. నాగరాజు, గుంజి శ్రీనివాసులు, ముద్దు కష్ణ, వెంకటేశ్వర్లు, నరసింహారావు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ :క్రీడల్లో గెలుపోటములు సహజమని,ప్రతి ఒక్కరూ రెట్టింపు ఉత్సాహంతో మళ్లి క్రీడల్లో పాల్గొని విజయాలు సాధించాలని జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు అన్నారు.ఆదివారం సంక్రాంతి పండుగ సందర్భంగా నెల్లూరు రూరల్ మండల పరిధిలోని మాదరాజు గూడూరులో ఈ నెల 10వ తేదీ నుంచి జరుగుతున్న క్రికెట్ పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఎంటర్‌ప్రైజెస్, నెల్లూరు హబ్, కేఎన్ఆర్ రియాల్టి సంయుక్త ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో 40 టీమ్‌లు పాల్గొన్నాయి. నాలుగు టీమ్‌లను విజేతలుగా ప్రకటించారు. మొదటి బహుమతిగా రూ.30వేలు, ద్వితీయ బహుమతిగా రూ.20వేలు,తతీయ బహు మతిగా రూ. 10వేలు, నాల్గవ బహుమతిగా రూ.2వేలు ప్రకటించారు. ఆర్గనైజర్ అరవింద్ , ప్రదీప్,నరేష్ జనసేన పార్టీ నగర ప్రధాన కార్యదర్శులు కాంతర్ ,శినీవరపు అజయ్ బాబు , నగర కార్యదర్శి ప్రతాప్ పాల్గొన్నారు.

టిడిపిలో చేరికలు

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్ఎ బొల్లినేని

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని తోటల చెరువుపల్లి గ్రామంలో ఆదివారం మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు ఆధ్వర్యంలో జరిగిన బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో సుమారు 150 మందికి పైచిలుకు టిడిపి చేరారు. గత రెండు రోజులుగా వైసిపి నాయకులు చేస్తున్న ఒత్తిళ్లకు సైతం తలగకుండా తెలుగుదేశం పార్టీలో చేరడం విశేషంగా మారింది. కార్యక్రమానికి ముందుగా గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బొల్లనేని రామారావు మాట్లాడారు. ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి జరిగిందంటే అది కేవలం తెలుగుదేశం పార్టీలోనే అని స్పష్టం చేశారు. జాతీయ ప్రాజెక్టు అయిన కామధేనువును కొండాపురానికి తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ దేనని, అంతేకాకుండా 27వేల మరుగుదొడ్లు కట్టించామని, 4000 ఇళ్ల పేదలకు నిర్మించామని, కొన్ని వందల చెక్ డ్యాములు, ఉదయగిరి, వింజమూరు నూతన వైద్యశాలలు, నాలుగు విద్యుత్ సబ్ స్టేషన్లు ఇవన్నీ టిడిపి పాలనలో జరిగిన అభివృద్ధి కాదా.. అవి వైసిపి వాళ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, తాను ఉదయగిరి ఎంఎల్ఎగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతోటే తోటల చెరువుపల్లి గ్రామాన్ని అభివృద్ధి పనులు చేస్తామని హామీనిచ్చారు. ప్రస్తుతం ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజల నెత్తిన పన్నుల భారం వేసి తిరిగి ప్రజలకే ఇస్తూ దానికి సంక్షేమం అనే పేరు పెట్టి రాష్ట్రాన్ని సంక్షోభంలోకి తీసుకువెళ్తున్నారని దానిని ప్రజలు బాగా గమనిస్తున్నారని తెలిపారు. టిడిపిలో చేరేందుకు సిద్ధమైన గ్రామస్తులను వైసిపి చోటా నాయకులు బెదిరింపులకు గురిచేశారని గ్రామస్తులు తెలిపారని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థ అన్న ఇంగీత జ్ఞానం కూడా లేకపోవడం అత్యంత బాధాకరమైన అంశమన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, టిడిపి సీనియర్ సీనియర్ నాయకులు చంద్ర ఉమామహేశ్వరరావు, తెలుగు యువత ముజ్జే లక్ష్మీనారాయణ, శ్రీకాంత్ యాదవ్, జనసేన మండల అధ్యక్షులు నాయబ్ రసూల్, నాదెళ్ల రాజా, పేరం సుధాకర్ రెడ్డి, కొండలరావు, తాతపూడి లాభాన్, పందిటి శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి, జానీ భాయ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు సర్టిఫికెట్స్ అందజేత

ప్రజాశక్తి-కావలి : సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణం ప్రముఖ వ్యాపారవేత్త, రోటరీ క్లబ్ సభ్యులు బచ్చు వీరాస్వామిపూర్తి సహకారంతో సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో నాలుగు నెలలపాటు ఉచితంగా మగ్గం, టైలరింగ్ శిక్షణ నేర్చుకున్న మహిళలకు ఆదివారం రోటరీ క్లబ్‌లో సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో దాత ప్రముఖ వ్యాపారవేత్త, రోటరీ క్లబ్ సభ్యులు బచ్చు వీరాస్వామి, రోటరీ క్లబ్ సభ్యులు సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, ప్రముఖ వ్యాపారవేత్త, మాజీ రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఎమ్.జయచంద్ర నాయుడు, సంయుక్త సేవాసంస్థ మాజీ అధ్యక్షుడు బుర్ల.రఘు కుమార్ రెడ్డి, సంయుక్త సేవాసంస్థ సభ్యులు నెలటూరి శివప్రసాద్ రెడ్డి, ఎమ్.అజిత్ బాబు, ఎమ్‌విఎన్ ప్రసాదరావు, నైన్ కంప్యూటర్ వెంకటరెడ్డి పాల్గొని కుట్టు శిక్షణ, మగ్గం వర్క్ నేర్చుకున్న మహిళలకు సర్టిఫికెట్స్ అందజేశారు.

మళ్లీ సిఎంగా జగన్‌నే గెలిపించుకోవాలి

మాట్లాడుతున్న రాజగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-ఉదయగిరి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నవరత్నాలు ప్రతి ఇంటికి చేరాలంటే మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రావాలని నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని క్రిష్ణంపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన గడపగడప తిరుగుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు తీరును పదకాల చేరువను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఈశ్వరమ్మ, మాజీ ఎంపిపి చేజర్ల సుబ్బారెడ్డి, జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుదుద్దీన్, సర్పంచులు అక్కి ప్రమీల, ఎం.నారాయణమ్మ, సాహిత్య అకాడమీ డైరెక్టర్ అక్కి భాస్కర్ రెడ్డి, సచివాలయం మండల కన్వీనర్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి-కొడవలూరు : ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ తెలుగుదేశం పార్టీ హామీగా ఇస్తుందని కొడవలూరు మండలం గువ్వగుంటలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న పొలంరెడ్డి దినేష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎలక్షన్‌లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు అభివృద్ధిలో నడిపిస్తారని తెలియజేశారు. మండల అధ్యక్షుడు అమరేంద్ర రెడ్డి, మాజీ ఎంపిటిసి ఆర్ల సురేంద్ర, మాగుంట సతీష్ రెడ్డి, కేత వెంకటరమణారెడ్డి, నాపా వెంకటేశ్వర్లు నాయుడు, చెముకుల వెంకయ్య, కోడూరు బుచ్చిరెడ్డి, కోడూరు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్ఎఫ్‌పిఇ, జిడిఎస్ కమిటీల మహాసభలు

ప్రజాశక్తి-కావలి : అఖిల భారత తపాలా ఉద్యోగుల గ్రూప్ సి, పి.4 కావలి బ్రాంచ్ ద్వై వార్షిక సభలు, జిడిఎస్ యూనియన్ జనరల్ బాడీ సమావేశాలు ఆదివారం కావలి పట్టణంలోని ది కారొనేషన్ రీడింగ్ రూమ్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఎపి సర్కిల్ సెక్రెటరీ గ్రూప్ "సి" బి శ్రీధర్, ఎపి సర్కిల్ పి.4 సెక్రెటరీ సి హెచ్ విద్యాసాగర్, నెల్లూరు డివిజనల్ పి.3, పి.4 నాయకులైన సిహెచ్ హరి, పి.రాజేష్, వి అనిల్, కె ప్రసాద్, బి పెంచలయ్య, తదితర ముఖ్య నాయకులు ఆధ్వర్యంలో కావలి బ్రాంచ్ పి.3, పి.4 నూతన కార్యవర్గం ఎన్నుకొన్నారు. గ్రూప్ సి బ్రాంచ్ ప్రెసిడెంట్‌గా బీసాబత్తిన నీరజ, ఎల్.ఎస్.జి. ఎస్ పి ఎం కలిగిరి ఎస్ఒ, సెక్రెటరీగా గుమ్మడి రంగ బాబు, పిఎ, కావలి హెచ్ఒ ట్రెజరర్‌గా తాతా బాలఅంకయ్య, ఒఎఫ్ఎఫ్ జి ఎస్.పి.ఎం. కొండాపురం. ఎస్ఒ. ఎన్నికయ్యారు. పి.4 బ్రాంచ్ ప్రెసిడెంట్‌గా శెట్టిపల్లి సురేష్ కుమార్, పోస్ట్ మాన్ కావలి హెచ్.ఒ, సెక్రెటరీగా షేక్ మహమ్మద్ అజీజ్, పోస్ట్‌మాన్, కావలి హెచ్.ఒ, ట్రెజరర్‌గా అంబి మాధవి, పోస్ట్ ఉమన్ కావలి హెచ్.ఓ ఎన్నికయ్యారు. సమావేశంలో జిడిఎస్ నాయకులు బుడంగుంట శ్రీనివాసులు, వురుబిండి రామకృష్ణారెడ్డి, అన్నవరం చైతన్యకుమార్, వట్టికాల శ్రీనివాసులు, తదితర జి.డి.ఎస్.నాయకుల నాయకత్వంలో జిడిఎస్ సభ్యులతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు.

కోడి కత్తి శ్రీనును విడుదల చేయాలి

ప్రజాశక్తి-కావలి : కోడి కత్తి శ్రీనును విడుదల చేయకుంటే జగనన్న ప్యాలెస్ ఎదురుగా ఆందోళన చేస్తామని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. ఆదివారం కావలి పట్టణంలోని బ్రిడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేసి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ కోడి కత్తి శ్రీనును విడుదల చేయాలని వారి కుటుంబానికి రక్షణ కల్పించాలన్నారు. ఉన్నత న్యాయస్థానాలు జోక్యం చేసుకొని ప్రతిపేదవానికి సమాన న్యాయం చేయాలి కాబట్టి ముఖ్యమంత్రికి కూడా ఎన్‌బి డబ్ల్యూ వారెంట్ ఇచ్చి కత్తి శ్రీనివాసులు కేసును పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా దళితులందరూ జగన్‌మోహన్‌రెడ్డి ప్యాలెస్ ఎదురుగా ధర్నా చేపడుతామని హెచ్చరిస్తున్నామని తెలిపారు. ఈ ధర్నాలో ఎంఆర్‌పిఎస్ నాయకులు జరుగుమల్లి విజయరత్నం, గిరిజన నాయకుడు చౌటూరి లక్ష్మయ్య, దళిత నాయకుడు ముక్కు మోహన్‌రావు, ఆలూరి బ్రహ్మయ్య, కుందుర్తి లక్ష్మయ్య, వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : కొమరిక గ్రామంలోని శ్మశాన భవన నిర్మాణానికి ఎన్నారై ఇందుపూరు పవన్ కుమార్ రెడ్డి ఆర్థికసాయంతో ఆదివారం శంకుస్థాపన నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలు నుంచి వర్షాకాలంలో అంత్యక్రియలు నిర్వహించేందుకు కొమ రిక గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఎన్నారై ఇందుపూరు పవన్ కుమార్ రెడ్డి పూర్తి ఖర్చుభరిస్తూ వస్తానని, వాటికలో భవనం నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. దాంతో గ్రామస్తులు సర్వత్ర హర్షం వ్యక్తపరిచారు. ఈ శంకుస్థాపనలో గూడూరు సుధాకర్ రెడ్డి, ఎంపిటిసి చెన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు గూడూరు శివకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

జాతీయస్థాయి గుర్తింపు తీసుకురావాలి



ప్రజాశక్తి-కావలి : జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించి కావలి పట్టణానికి గుర్తింపు తీసుకురావాలని కావలి తెలుగుదేశం నాయకులు కావ్య కృష్ణారెడ్డి క్రీడాకారులకు పిలుపునిచ్చారు. గత వారం రోజులుగా కావలి పట్టణంలో ఇందిరానగర్ యువత ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కావ్య కృష్ణారెడ్డిని ఘనంగా సత్కరించారు. మొదటి బహుమతి రూ.30వేలు కెసిపిడి లెవెన్స్, రెండవ బహుమతి రూ.20వేలు లెవెన్ బుల్స్, మూడవ బహుమతి రూ.10వేలు కెకెఆర్ లెవెన్స్, నాల్గవ బహుమతి రూ.5వేలు లెవెన్ కింగ్స్ టీమ్స్ గెలుపొందాయి. టీమ్ మెంబెర్స్‌కు కావ్య క్రిష్ణారెడ్డి నగదు బహుమతులను, షీల్డ్స్ అందజేశారు. అనంతరం క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయన్నారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం

- హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి. వెంకటరమణ

ప్రజాశక్తి-నెల్లూరు

షాపింగ్ మాల్స్‌లో కొనుగోలు చేస్తున్న ప్రతీ వస్తువు తయారు చేసిన తేదీ, ఎన్ని రోజుల్లోగా వినియోగించుకోవాలో తెలియజేసే పూర్తి సమాచారం ముద్రించి ఉంటుందని, వాటిని పరిశీలించి వినియోగదారులు కొనుగోలు చేసి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పి.వెంకటరమణ పేర్కొన్నారు. భోజన ప్రియులు హెూటల్స్‌లో తినే పదార్థాలను ఒకటికి రెండు సార్లు పరిశీలించి తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మాసం, చికెన్ వంటివి కొనుగోలు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇంకా పలు విషయాలు ఆయన మాటల్లోనే..

ప్రశ్న. నగరంలో ఇష్టానుసారంగా చెడిపోయిన, బూజుపట్టిన మాంసం విక్రయాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. ముందు రోజు వండి విక్రయించగా మిగిలిపోయిన మాసం, చికెన్ కూరలను ఫ్రీజర్స్‌లో భద్రపరిచి తిరిగి మరుసటి రోజు విక్రయాలు కొన్ని హోటల్స్‌లో జరుగుతున్నాయి. వీటిని అరికట్టేందుకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు..?

జవాబు. గతంలో కార్పొరేషన్‌లో హెల్త్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న సమయంలో ఈ సమస్యపై వినియోగదారుల నుంచి ఫిర్యాదులు రావడంతో మాంసం విక్రయ శాలలపై, హోటల్స్‌పై ఆకస్మిక తనిఖీలు చేశాం. ఆ సమయంలో చెడిపోయిన మాంసం, చికెన్ పదార్థాలను చెన్నయ్ వంటి నగరానికి తరలించి విక్రయిస్తున్న ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్నాం. చెడిపోయిన మాంసం, చికెన్ విక్రయిస్తున్నట్లు వినియోగదారులు గుర్తించిన వెంటనే సమాచారం అందజేయాలి. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతాం. వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, పోలీసుల సహకారంతో దాడులు చేసి చెడిపోయిన మాంస ఉత్పత్తులను విక్రయిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ లక్ష్యం.

ప్రశ్న. నగరంలో ప్లాస్టిక్ వినియోగం అధికంగా ఉంది. ముఖ్యంగా క్యారీ బ్యాగ్‌లు, డిస్పోజల్ గ్లాసులు, వినియోగం రోజురోజుకు ఎక్కువైపోతున్నాయి. వీటిని వినియోగం వల్ల పర్యావరణం పూర్తిగా దెబ్బతింటుంది. వీటి నివారణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు..?

జవాబు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వల్ల పర్యావరణం దెబ్బతింటుందని, 50 మైక్రాన్ కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం విధించాం. గతంలో నగరంలోని పలు దుకాణాలపై దాడులు నిర్వహించి క్యారీ బ్యాగులు వినియోగిస్తున్న వారిపై కేసులు నమోదు చేశాం. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను మార్కెట్‌లో విక్రయించకుండా కఠినమైన చర్యలు తీసుకున్నాం. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని, ప్రజల్లో చైతన్యం వస్తే ఈ ప్లాస్టిక్ మహమ్మారిని నియంత్రించడం సాధ్యం కాదు. ఏదేమైనా కార్పొరేషన్ అధికారులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల విక్రయంపై పూర్తిగా నిషేధం విధించింది. క్యారీ బ్యాగులు, డిస్పోజల్ గ్లాసులు వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు తిరిగి ఆకస్మిక దాడులు నిర్వహించేందుకు పక్కా ప్రణాళిక రూపొందించుకుంటున్నాం. తిరిగి కార్పోరేషన్ అధికారులు దాడులు చేయడం అనేది రోజు వారి విధుల్లో ఒకటిగా రూపొందించుకుంటున్నాం. క్యారీ బ్యాగుల వినియోగం వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు వివరించి గుడ్డసంచులు వాడి విధంగా చైతన్యపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ముఖాముఖి

ప్రశ్న. నగర పాలక సంస్థ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్దేశించిన "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమాన్ని ఏ తరహాలో నిర్వహిస్తుంది. అన్ని డివిజన్లలో నిర్వహించేందుకు కార్యాచరణ ఏమైనా రూపొందించుకుందా..?

జవాబు. పరిసరాల పరిశుభ్రతతోనే మహాత్ముని ఆశయ సాధన సాధ్యమవుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్దేశించిన "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమాన్ని నగర పాలక సంస్థ అన్ని డివిజనుల్లో నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రమదానం ద్వారా వివిధ ప్రాంతాలలో స్థానిక పరిసరాలను శుభ్రం చేసి పారిశుధ్య నిర్వహణ పనులను ఇప్పటికే ప్రారంభించాం. స్థానిక ఇరుగాళమ్మ దేవలయం స్వర్ణాల చెరువు గణేష్ ఘాట్ ప్రాంతంలో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ వ్యర్థాల నుంచి పర్యావరణాన్ని కాపాడేందుకు శ్రీకారం చుట్టాం. ప్రజలు ప్రతిఒక్కరూ తమవంతు సహకారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పరిశుభ్రత ద్వారా అభివృద్ధి అణా ఆశయంతో నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజనుల్లో వీధులను చిమ్మడం, డ్రెయిన్ కాలువల్లో పూడికతీత పనులు చేపట్టడం, సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు చేస్తుంది.

మాట్లాడుతున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి

సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి-ఉదయగిరి

మండలంలోని క్రిష్ణంపల్లి గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను ఆదివారం నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు సంతోషంగా ఆనందంగా జీవించాలంటే ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన నవరత్నాలు మళ్లీ అందాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని అందుకు ప్రతిఒక్కరూ ఆశీర్వాదం ఉండాలన్నారు. కరోనా విపత్కర తరుణంలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలను ఆదుకున్నారన్నారు. అనంతరం సొంత నిధులు వెచ్చించి సచివాలయం ఆర్‌బికె హెల్త్ క్లినిక్ ఒకే చోటు ఉండేందుకు భూమిని కొనుగోలు చేసి నిర్మాణాలు చేపట్టిన సాహిత్య అకాడమీ డైరెక్టర్ సర్పంచ్ అక్కి ప్రమీల భాస్కర్ రెడ్డిని అభినందించారు. ముందుగా సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో మాజీ ఎంపిపి చేజర్ల సుబ్బారెడ్డి, జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు, మండల కన్వీనర్ ఓబుల్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, సర్పంచులు అక్కి ప్రమీల, ముత్తుకొందు నారాయణమ్మ, జెసిఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, 8 మండలాల జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

కర్రా పోలయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు

కర్రా పోలయ్య సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-దగదర్తి : సిపిఎం మండల కార్యదర్శి, సీనియన్ నాయకులు కర్రా పోలయ్య సేవలు మరువలేనివని, ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని లయన్స్‌నగర్‌లో నిర్వహించిన అంత్యక్రియల్లో కర్రా పోలయ్య మృతదేహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర రాజగోపాల్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్, గోనె దయాకర్, గజ్జ నాగేశ్వరరావు, కె పెంచల నరసయ్య, జక్కా శేషమ్మ నివాళు లర్పించారు. వారు మాట్లాడుతూ సౌమ్యుడుగా, వివాదరహితుడుగా అన్ని పార్టీ నాయకులు ప్రజలతో సత్సంబంధాలు కలిగిన నాయకుడు కర్రా పోలయ్య అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. మండలంలోని సిపిఎం బాధ్యుడు వ్యవహరించారని తెలియజేశారు. పార్టీకి అనేకరకాలుగా సేవలు చేసిన మహనీయులన్నారు. ఆయన గీతం పజానాట్యమండలి సభ్యులుగా, మండల సిఐటియు ప్రధాన కార్యదర్శిగా, సిపిఎం మండల బాధ్యుడిగా సేవలు అందించారన్నారు. దగదర్తిలో నిర్మించిన జక్కా వెంకయ్య విజ్ఞాన కేంద్రాన్ని నిర్మాణ బాధ్యతలు కూడా దగ్గరుండి చూసుకున్నారన్నారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో నాయకులు పులిగొండ్ల శ్రీరాములు, జొన్నలగడ్డ వెంకమరాజు, గోగుల శ్రీనివాసులు, ఎం.మోహన్ రావు, ఆలూరు తిరుపాలు, పోతంశెట్టి రఘురామయ్య, గండవరపు శేషయ్య, గండవరపు శ్రీనివాసులు, తుళ్లూరు మాల్యాద్రి, కత్తి శ్రీనివాసులు, మంగళ పుల్లయ్య, పోతంశెట్టి విద్యాచరన్, మాదాల రాము, గోపసాని రమేష్, ఒంటేరు సుధాకర్, పెరికల మాల్యాద్రి, గురుజాల వెంకటేశ్వర్లు, మంద మహేష్, మంద శ్రీనయ్య, ఎస్‌కె కాలేషా, వింజన్ సుబ్బయ్య, చల్లా మాల్యాద్రి, గోపసాని మధు, గొల్లపల్లి రామయ్య, గొల్లపల్లి వెంకటరమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి : సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించి గెలుపొందిన క్రికెట్ విజేతలకు బహుమతులు జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయులు అందజేశారు. ఆదివారం మండల పరిధిలోని గుడినరవ గ్రామంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి ఫైనల్ మ్యాచ్‌లో గుడినరవ జట్టు విజేతగా దాసరపల్లి జట్టు రన్నర్‌గా నిలవగ అందులో భాగంగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆర్థికసాయంతో విజేతకు రూ.25వేల నగదు బహుమతి ట్రోఫీ, రన్నరప్‌కు రూ.15వేల నగదు బహుమతి ట్రోఫీలను ముఖ్య అతిథి జెడ్‌పిటిసి మోడీ రామాంజనేయుల చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో మాజీ మండల ఉపాధ్యక్షులు బాలిబోయిన శ్రీనివాసులు, మాజీ సర్పంచులు బాలిబోయిన వెంకటేశ్వర్లు, అంబటి సుబ్బారెడ్డి, వైసిపి నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరవధిక సమ్మె

కావలిలో...

ప్రజాశక్తి-కావలి రూరల్

అంగన్‌వాడీల డిమాండ్ల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 41వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా శిబిరం వద్ద అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు కె.రఘురావమ్మా, విజయలత, సుభాషిని, మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని 41 రోజులుగా సమ్మె చేస్తున్నామని ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించలేదని, చలో విజయవాడ వెళ్లాలనుకుంటే పోలీసులు అర్ధ రాత్రి కూడా ఇళ్లకి వచ్చి నోటీసులు తీసుకోవాలని ఒత్తిడి చేసి నోటీసులు ఇస్తున్నారని ఇది చాలా దుర్మార్గమైన చర్య అని తెలియజేశారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతుంటే ఇప్పటివరకు పరిష్కరించ లేదన్నారు. తాము జీతాలు పెంచమని, పనికి తగిన వేతనం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరుతున్నామని అవి పరిష్కరించకుండా ప్రభుత్వం రకరకాలుగా తమపై నిర్బంధాలు ప్రయోగిస్తూ ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి అక్కాచెల్లెళ్ల పాలనా అని చెప్పి మోసగించాడని 41 రోజులుగా తాము రోడ్డెక్కి న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుంటే ఈ ముఖ్యమంత్రికి తమ సమస్యలు పట్టడం లేదని విమర్శించారు. అధికారంలోకి రాకముందు అందరికీ న్యాయం చేస్తానని చెప్పి, ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని హామీలను ఇచ్చి, గద్దినెక్కిన తర్వాత ఇలా ఇబ్బందులకు గురి చేయడం ఎంతవరకు న్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలు ముఖ్యమంత్రికి చెప్పుకునేందుకు విజయవాడకు వెళ్లాలంటే పోలీసులు ఎక్కడికి అక్కడ నిర్బంధం ఉపయోగిస్తున్నారని తెలిపారు. భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఇలాంటి ప్రభుత్వాలకు తగిన సమయంలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, టి మాల్యాద్రి, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు రమాదేవి, కళావతి, జయంతి, తోపాటు టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై దాడికి సిఐటియు నిరసన ర్యాలీ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : అంగన్‌వాడీలపై, సిఐటియు నాయకులపై పోలీసులు జరిపిన దాడికి నిరసన తెలియజేస్తూ ఇందుకూరుపేట మండల సిపిఎం, సిఐటియు నాయకులు నల్ల జెండాలతో ఇందుకూరుపేట ఆటో స్టాండ్ నుండి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీలపై దాడులు ఆగాలని నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎస్.కె.చాన్‌బాషా మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన కోరికను నెరవేర్చాలని గత 40రోజుల నుంచి సమ్మె చేస్తుంటే ఓర్వలేని ప్రభుత్వం మహిళలు అని కూడా చూడకుండా లాఠీఛార్జ్ చేయడం అమానుషమన్నారు. తమ నాయకులు అంగన్‌వాడీల పక్షాన పోరాడుతుంటే తమ నాయకులను కూడా ఇష్టానుసారంగా పోలీసులు దాడి చేశారన్నారు. వైసిపి ప్రభుత్వం అంగన్‌వాడీలను చిన్నచూపు చూస్తుందన్నారు. అంగన్‌వాడీల కోర్కెలు నెరవేర్చని పక్షంలో ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. తమ నాయకులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, రైతుసంఘం నాయకులు తిక్కవరపు ప్రభాకర్ రెడ్డి, ఆటో యూనియన్ నాయకులు మనోహర్, నాయుడు, మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న సిపిఎం, సిఐటియు నాయకులు

వైద్యులకు ఆదర్శప్రాయుడు డాక్టర్ రామ్

ప్రజాశక్తి-కావలి

రామ్‌చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

డాక్టర్లకు ఆదర్శప్రాయుడు ప్రజా వైద్యులు, జనం మనిషి, నెల్లూరు రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల వ్యవస్థాపకుడు డాక్టర్ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి (డాక్టర్ రామ్) అనిడాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ డి.మనోహరరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం డాక్టర్ రామ్ జయంతి కార్యక్రమాన్ని డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో ముసునూరు గిరిజన కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ రామ్ ప్రతిభావంతులైన వైద్యుడు అని, అత్యవసర సమయాల్లో బ్లేడుతో కూడా ఆపరేషన్ చేసేవారని తెలియజేశారు. డాక్టర్ రామ్‌సెంటర్ డైరెక్టర్ కె.తాతిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ రామ్ కొన్ని వేలమంది పేదలకు ఉచితంగా వైద్యం అందించిన మానవతా మూర్తి అని తెలియజేశారు. బీడీ కార్మికుల, రిక్షా కార్మికుల న్యాయమైన కోరికల కోసం కూడా అనేక పోరాటాలు చేసి, వారికి న్యాయం చేశాడన్నారు. సామాజిక కార్యకర్త ఎం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ రామ్ మనస్సున్న డాక్టర్ అని, మారు మూల గ్రామాలలోని ప్రజలకు వైద్యం అందాలని బేర్ ఫుట్ డాక్టర్లను తయారు చేశారని, ఎందరో వైద్యులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలోని అనేక ప్రాంతాలలో డాక్టర్ రామ్ ఆశయాలతో ప్రజావైద్యశాలలను స్థాపించి ప్రజలకు వైద్యసేవలను అందించటం మనం చూస్తున్నామని కొనియాడారు. స్థానిక గిరిజనులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గిరిజన మహిళా నేతలు జ్యోతి, చెంచమ్మ, తదితరులు పాల్గొన్నారు.

12 పూరిళ్లు దగ్ధం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని డిసిపల్లిలో వలస కూలీలకు చెందిన 12 పూరిళ్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కూలీలు ప్రాణాపాయం నుండి తప్పించుకున్నారు. ఈ అగ్ని ప్రమాదంలో బంగారు, నగదు, వంట సామగ్రి కాలిబూడిదై పోవడంతో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. ఘటనా స్థలానికి ఆత్మకూరు ఆర్‌డిఒ మధులత చేరుకొని కాలిబూడిదైన ఇంటిని, వంటసామగ్రిని పరిశీలించారు. ఆమెవెంట భీమవరం సొసైటీ మాజీ చైర్మన్ చిన్నారెడ్డి, గ్రామస్తులు, బాధితులున్నారు.

ఎఫ్ఎన్‌పిఒ యూనియన్‌లో చేరికలు

ప్రజాశక్తి-కావలి

సీనియర్ నాయకులు, పోరాటయోధులు ఎ.వి. కృష్ణయ్య, సి.హెచ్.వెంకయ్య, యు.పెంచలయ్య, ఆర్.పోలయ్య ఆల్ ఇండియా సెక్రటరీ జనరల్ వాసిరెడ్డి శివాజీ సమక్షంలో ఎఫ్ఎన్‌పిఒ యూనియన్‌లో చేరారు. వీరివెంట కావలి, ఆత్మకూరు, నెల్లూరుకు చెందిన పోస్టల్ డిపార్ట్మెంట్, జిడిఎస్ ఉద్యోగులు వందల సంఖ్యలో ఎఫ్ ఎన్‌పిఒ యూనియన్‌లో చేరారు. యూనియన్ సర్కిల్, డివిజనల్ నాయకులు వారికి డిక్లరేషన్ ఫారాలు ఇచ్చి, కండువాలు కప్పి ఆత్మీయ ఆహ్వానం పలికారు. ఉద్యోగులందరూ. యూనియన్‌ను బలోపేతం చేయాలనీ సొసైటీలో ఎఫ్ఎన్‌పిఒ యూనియన్ పాలకవర్గం కావాలని ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. అలాగే చాలా మంది ఉద్యోగులు యూనియన్ లో చేరడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేయడానికి మిక్కిలి సంతోషిస్తున్నామని పేర్కొన్నారు.

కావ్య క్రిష్ణారెడ్డిని కలిసిన మత్స్యకారులు

ప్రజాశక్తి-కావలి రూరల్

మండల పరిధి లోని పలు గ్రామాల చెందిన మత్స్యకార నాయకులు కావలి టిడిపి నాయకులు కావ్య క్రిష్ణారెడ్డిని ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. భారీగా విచ్చేసిన మత్స్యకారులు తమ మద్దతును క్రిష్ణారెడ్డికి తెలియజేశారు. రాబోయే ఎన్నికల్లో ఆయన వెంటే నడుస్తామని, పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని మత్స్యకార నాయకులు క్రిష్ణారెడ్డికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అక్కంగారి రామకృష్ణ, ఇంద్ర, చంద్ర, నరసింహ, హరికృష్ణ, దుర్గయ్య, తదితర మత్స్యకార నేతలు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకోవడం సంతోషకరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

18నెలల క్రితం జరిగిన ఉపఎన్నికల సందర్భంగా ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీని నెలబెట్టుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని, ఎన్నో దశాబ్ధాలుగా గండ్లవీడు, వెన్నవాడ తదితర గ్రామాల ప్రజలు కోరుతున్న రామస్వామిపల్లి–నల్లగొండ్ల వరకు రోడ్డు నిర్మాణం, బొగ్గేరుపై కాజ్‌వే నిర్మాణాలకు శంఖుస్థాపన చేయడం ఎంతో శుభపరిణామమని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం గండ్లవీడు గ్రామంలో రూ.9.33 కోట్ల వ్యయంతో నియోజకవర్గంలోని నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలసి ఆయన శంఖుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఆత్మకూరు ఉప ఎన్నికల సమయంలో ఈ ప్రాంతానికి ప్రచారానికి వచ్చిన సమయంలో ఇక్కడి ప్రజలు తనను కోరిన ఒకేఒక్క కోరిక ఆత్మకూరు మండలాన్ని కలుపుతూ రోడ్డు నిర్మాణమేనని, ఆ సమయంలోనే తాను ప్రజలందరికీ ఒకటే తెలిపానని, తప్పక మీకు ఇచ్చిన మాట నెరువేరుస్తానని తెలిపానన్నారు. అందరి ఆశీర్వాదంతో 82వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన అనంతరం ఈ గ్రామానికి ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఈ గ్రామానికి చెందిన నాయకులు సమిష్టిగా కృషి చేశారని, వారిందరిని గ్రామస్తులు అభినందించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేసిన సంస్కరణల ఫలితంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు అందాయని, ఇప్పటి వరకు రాష్ట్రంలో రూ.3లక్షల కోట్లను ప్రజలందరికీ అందజేశామన్నారు. పడకండ్ల పంచాయతీలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాల కింద ఇప్పటి వరకు రూ.27 కోట్లు అందజేశారని, గత ప్రభుత్వ హయాంలో రూ.2కోట్లు మాత్రమే అందజేశారని, ఇది ప్రజలందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందడంతో నాడు–నేడు ద్వారా విద్యార్థుల చదువులు అభివృద్ధిలోకి రావడం, సచివాలయ వలంటీర్ల వ్యవస్థల ద్వారా గడప దాటకుండానే వారి ఇంటికి సంక్షేమం అందుతుందని, ఇలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిందని గుర్తు చేశారు. గతంలో అధికారంలో ఉన్న ప్రతిపక్ష పార్టీ ఒకే ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు సాగించారని, అమరావతిలో మౌలిక సదుపాయాలు కల్పనకు రూ.5లక్షల కోట్లు అవసరమన్నారని అన్నారు. ఇలా ఒకే ప్రాంతం అభివృద్ధి చెందితే ప్రజలకు జరిగే మంచి ఏమిటన్నారు. జగనన్న ప్రభుత్వం రూ.3లక్షల కోట్లతో విద్య, వైద్యం, వ్యవసాయంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ప్రతి కుటుంబ సంక్షేమం అభివృద్ధి కోసం శ్రమిస్తున్న తమ జగనన్న ప్రభుత్వాన్ని మీరందరూ కళ్లారా చూశారని, గతంలో మాదిరిగా పచ్చకండువా కప్పుకున్న వారికి మాత్రమే పించన్లు, అభివృద్ధి పనులు అంటూ ప్రభుత్వంలో లేవని, ఇదంతా గమనించి మళ్లీ మన సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి, జెడ్‌పిటిసి పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, మర్రిపాడు మాజీ మండల కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు, జిల్లా ప్రచార కార్యదర్శి మాముడూరు సుధాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కె.వి.శ్రావణ్ కుమార్, పార్టీ పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, మండల రూరల్ వైసిపి కన్వీనర్ జితేంద్ర నాగ్ రెడ్డి, సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ సానా వేణుగోపాల్ రెడ్డి, బట్టేపాడు పిఎసి చైర్మన్ బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, కొల్లి అఖిల్ నాయుడు, కొల్లి దొరస్వామి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎపై సుబ్బానాయుడు విమర్శలు

ప్రజాశక్తి-కావలి

దోపిడీ తప్ప అభివృద్ధి చేతగాని పరిపాలన నిర్వహిస్తున్న కావలి ఎంఎల్ఎ రామిరెడ్డిపై కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బ నాయుడు మాటలు తూటాలుగా విరుచుకుపడ్డారు. ఆదివారం ఆయన ఆధ్వర్యంలో అధికసంఖ్యలో పాల్గొన్న పార్టీ శ్రేణుల సమక్షంలో ఆదివారం పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో ఏదైనా ఒక్క శాశ్వత అభివృద్ధి పనిచేశారా.. అంటూ ఎంఎల్ఎను నిలదీశారు. కావలిలో భారీ అవినీతి జరుగుతోందని, స్వయానా ఎంఎల్ఎనే మూల కారణంగా కావలిని దోచుకు తింటున్నారని తెలియజేశారు. ఎంఎల్ఎ అవినీతి, అక్రమాలను ఆధారాలతో సహా బట్టబయలు చేస్తానని పత్రిక విలేకరుల సమక్షంలో తెలియజేశారు. ఏదేమైనా రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఒక్కతాటిపై నడిచి అఖండ మెజారిటీ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

పోలేరమ్మ ఉత్సవంలో ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కావలి రూరల్

కావలి మండల పరిధిలోని లింగంగుంట గ్రామంలో ఆదివారం జరిగిన శ్రీశ్రీ పోలేరమ్మ గ్రామ మహోత్సవంలో ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆప్కాస్ చైర్మన్ కోడూరు అనిల్ కుమార్ బాబు పాల్గొన్నారు. అనంతరం వారికి ఘన స్వాగతం పలికిన లింగంగుంట గ్రామ ప్రజలు, వైసిపి నాయకులు. అనంతరం లింగంగుంట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పోలేరమ్మ పొంగల్‌లో పాల్గొన్న ఎంఎల్ఎ టెంకాయలు కొట్టి పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ప్రసాద్ యాదవ్, మాజీ జెడ్‌పిటిసి కందుల శ్రీనివాసులు, శేఖర్, సురేష్, బ్రహ్మానందంతో పాటు గ్రామస్తులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-సీతారామపురం

మండలంలోని దేవమ్మచెరువు, పంద్రంగి గ్రామాల్లో నిరుపేద ఎస్‌టిలకు చలికాలం శీతల గాలుల నుంచి రక్షణ కోసం పోకలవారిపల్లి గ్రామానికి చెందిన దాసరి వీరయ్య తల్లిదండ్రుల జ్ఞపకార్థంగా దుప్పట్లును పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దాత దాసరి వీరయ్య మాట్లాడుతూ ప్రతియేటా తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఆది చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆది నారాయణ, పాండురంగయ్య, తదితరులున్నారు.